Regd No H/NL 16 — ప్రతి 40 పైసలు — శుక్రవారం 3-10-75

ఇండ్ల జాగా
షుమారు 150 అంకణముల యిండ్ల జాగా
నెల్లూరు దర్గామిట్ట, కస్తూరిదేవి విద్యాలయం సమీపమున విక్రయించబడును.
వివరాలకు
Advt Box No 226
ZAMIN RYOT
Nellore.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 47 — సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి — సంచిక 40

ఎమర్జన్సీ
50 రూపాయలకు పైన కొను ప్రతి ఒక్కరికి 10-10-75 వరకు స్పెషల్
10% డిస్కౌంటు
ఈ అవకాశం దినాదినిలో కూడా వుంది
విజయా హిందాలియం
డిస్ట్రిబ్యూటర్సు
చిన్నబజారు – నెల్లూరు.
ఫోన్ : 1515



## గాంధీజీ సన్నిధి చేరుకున్నాడు ప్రజానాయకుడు కామరాజ్!

నిష్కళంకుడు, నిస్వార్థుడు, నిరంతర సామాన్య ప్రజాసన్నిహితుడు, నిరాడంబరుడు, నిజమైన గాంధేయుడు అయిన మహానాయకుడు శ్రీ కామరాజ్ 2 తేది మధ్యాహ్నం అస్తమించారు. గాంధీ జయంతిరోజు పరమపదించిన కామరాజ్ అవసానకాలంలోకూడా గాంధేయుడే అయ్యాడు!

కామరాజ్ పరిపూర్ణ ఆరోగ్యంతోనే వుండినారు. తన అనుచరులతో, సహచరులతో రాజకీయ చర్చలు సాగిస్తూనే వుండినారు. మధ్యాహ్నం 2 గంటలకు భోజనం చేశారు. ఒడలంతా చెమటలు కమ్మాయి పడుకున్నారు. గుండెపోటు వచ్చింది. ప్రక్కనున్న డాక్టరును పిలిచారు. ఆయన వచ్చేలోగానే కన్ను మూశారు. తుదినిశ్వాసంవరకు రాజకీయ కార్యకలాపాలలో చైతన్యవంతంగా వుండి, పడకపట్టకుండా, నొప్పినోవి లేకుండా ప్రాణం వదలడం కామరాజ్ వంటి పుణ్యపురుషునికే చెల్లింది.

కామరాజ్ వయస్సు 72సంవత్సరాలు. బ్రహ్మచారి. 'నా' అని చెప్పతగినవారు ఆయనకు ప్రజలే!

పదిహేనేళ్ల వయస్సులో కామరాజ్ హృదయంలో 1919 జలియన్‌వాలాబాగ్ హత్యాకాండ స్వాతంత్ర్యాగ్నిని రగుల్కొలిపింది. గాంధీజీ పిలుపుతో వుత్తేజితుడైన కామరాజ్ సాదా వలంటీరుగా కాంగ్రెస్‌లో ప్రవేశించి ఆ సంస్థకే అధ్యక్షుడయ్యాడు; నాయకులకే నాయకుడయ్యాడు. చట్టాలు, నిబంధనలను ప్రక్కకు నెట్టి అక్కడికక్కడ ప్రజావసరాలు తీర్చిన ముఖ్యమంత్రిగా ప్రసిద్ధిగన్నాడు. నెహ్రూ తదనంతరం ప్రధానిత్వాన్ని, పలుసార్లు కేంద్ర మంత్రిత్వాన్ని తిరస్కరించగలిగిన స్వార్థత్యాగి శ్రీ కామరాజ్.

కామరాజ్‌ది విశిష్టమైన వినూత్నమైన నాయకత్వం. కాంగ్రెస్‌కుగాని, దేశానికి గాని ఇంగ్లీషు చదివినవాడిదే నాయకత్వం. విజయవంతమైన, ప్రతిభావంతమైన, సమర్థమైన నాయకత్వానికి ఇంగ్లీషు భాషాజ్ఞానం అవసరంలేదని రుజువు చేసినవ్యక్తి కామరాజ్. కామరాజ్ సలహా లేకుండా నెహ్రూ ఏపనీ చేసేవాడుకాదు; కామరాజ్ పథకం దేశరాజకీయాల్లో

— కొరవ 5 వ పేజీలో

## అసమ్మతీయుల గరళం : ముఖ్యమంత్రి విరుగుడు

ప్రధాని ఇందిరాగాంధి అత్యవసర పరిస్థితి ప్రకటిస్తూ ఇరవైసూత్రాల ఆర్థిక పథకం అమలు చేస్తామని ప్రకటించు వాగ్దానంచేశారు;కాంగ్రెసుకు సంవత్సరాల తరబడి కాంగ్రెసు అమలు చేయడానికి ప్రతిపాదిస్తూ వచ్చిన వివిధ కార్యక్రమాలను కొత్తరూపంలో పునర్వ్యవస్థ చేయడమే యీ పథకం సారాంశం.

అందుచేత ఇందులో కొత్త ఎంతవరకు అని వెతకడం కంటే వీటి అమలుకు కృషి ఏమిటి అనేది విచారించడం సమంజసం. అమలు చేయడమే జరిగితే దేశస్వాతంత్ర్యం ముందునుండి కాంగ్రెసు చేసిన వాగ్దానాలు నెరవేర్చడం, తద్వారా ప్రజల ఆర్థిక స్వాతంత్ర్యానికి చక్కని పునాదులువేసి శాంతియుతమైన సామాజిక విప్లవసాధనానికి రహదారులను ఏర్పరచడం జరగాలి.

### మా హైదరాబాదు విలేఖరి

రాజకీయ స్వాతంత్ర్యం సాధించిన కాంగ్రెసు, వివిధదేశాల రాజకీయ లక్ష్యాలను తరిచి మందిని, పెంచడానికి మంచివనుకున్న విషయాలను పొందుపొరుస్తూ దేశానికి రాజ్యాంగ శాసనం సమర్పించింది. ఈనాటివరకు దేశ స్వాతంత్ర్య పరిరక్షించబడిందంటే, ముఖ్యంగా మిగతా ఆసియా దేశాలతో రాజకీయపరిణామాలను దృష్టిలో వుంచుకుంటే, ఆ రాజ్యాంగ శాసనం వల్లనే అనుకోవాలి.

ప్రజాస్వామ్యం పదిలంగా వుండడానికి న్యాయస్థానాలకిచ్చిన ప్రాముఖ్యతను కొందరు ప్రజావ్యతిరేక విధానాలకు అనుగుణంగా ప్రయోజన పడుచుకున్నారు. అందుకే దానిని ప్రజాహితంగా మలచుకోవడానికి ఎన్నో సవరణలు ప్రతిపాదించవల్సివచ్చింది; అతి విశాలహృదయంతో ఏర్పరిచిన ప్రాథమిక హక్కులకు పరిమితులను ఏర్పరచవల్సివచ్చింది; సామాజిక న్యాయాన్ని భంగపరిచే ప్రజావ్యతిరేక శక్తుల కార్యక్రమాలు అదుపులో పెట్టవల్సివచ్చింది.

ప్రతి మంచిపనికి, ప్రజాహిత కార్యక్రమానికి కోర్టులను అడ్డంవేసే ప్రయత్నం అంతంచేయాల్సివచ్చింది. ప్రజలు, పార్టీల స్వాతంత్ర్యాల మధ్య,ప్రజల స్వతంత్రాన్ని రక్షించడానికి ప్రభుత్వం పూనుకోవల్సివచ్చింది. అందుకే రెండుమూడు దశాబ్దాలుగా దాటిపడిన వాగ్దానాలను ప్రధాని ఇందిరాగాంధి తన ఇరవైసూత్రాల పథకం

—కొరవ 5 వ పేజీలో

**CHANDRA BHAVAN**
Trunk Road — NELLORE

To Give a Boost to our
Prime Minister's Progressive Plans

**GRAND REDUCTION**

| OLD PRICES | | NEW REDUCED PRICES | |
|---|---|---|---|
| Full Meals | 2-50 | Full Meals | 2-25 |
| Plate Meals | 2-00 | Plate Meals | 1-50 |

Plate Meal 30 T. Rs. 40-00

మన ప్రధాని అభ్యుదయ మార్గాలను అనుసరించి
26-9-75 నుండి మేము యిచ్చే మరింత సహకారం

**భోజనం ధరలో గొప్ప తగ్గింపు**

పాత ధర. ఫుల్ మీల్స్ : రు. 2-50 ప్లేట్ మీల్స్ : 2-00
క్రొత్త ధర: ఫుల్ మీల్స్ : రు. 2-25 ప్లేట్ మీల్స్ : 1-50
ప్లేట్ మీల్స్ : 30 టి. రూ. 40-00

చంద్రభవన్
శాఖాహార కాఫీ భోజనశాల
ట్రంకురోడ్డు - నెల్లూరు.

**"ట్రాక్టర్లు"**
ప్రపంచబ్యాంకు పథకంక్రింద
3579 అప్లికేషన్లకు లోన్సు శాంక్షను కాగా 1266 అప్లికెంట్సుకు మాత్రం ట్రాక్టర్లు ఇచ్చుటకు
ఆగ్రో ఇండస్ట్రీస్‌వారు
నిర్ణయించినారు
పైకోటాలో మా కంపెని ట్రాక్టర్లు 1/3 వంతుమాత్రమే.
రైతుసోదరులు నిరుత్సాహపడకండి.
C. L. M. B. వారు ట్రాక్టరు లోన్సు మామూలు లోన్సుకు మార్చి వెనువెంటనే శాంక్షనుచేయుటకు అంగీకరించినారు.
మేము మా కంపెని ట్రాక్టర్లు
**FORD 3000 మరియు ESCORT 335**
లు వెంటనే ఇవ్వగలమని తెలుపుటకు సంతసించుచున్నాము.
కావలసినవారు L. M. B. లో సంప్రదించండి.
వివరములకు
**M/s. GOLD FIELDS**
Phone No. 634
No. 6. Old Post Office Road.
NELLORE-3.

# కృష్ణపట్నంకు కేంద్రప్రభుత్వం సున్నా చుట్టింది!

కృష్ణపట్నం రేవుకు కేంద్ర ప్రభుత్వం సున్నా చుట్టింది!

పిప్పింగు, రవాణా సంఘం సభలో మన ఎం. పి. శ్రీ డి. కామాక్షయ్య కృష్ణపట్నం సంగతి అడిగాడు. ఐదవ ప్రణాళికలో కృష్ణపట్నం రేవుకు ప్రాధాన్యమిచ్చి, తగిన నిధులు కేటాయించవలసిందిగా కామాక్షయ్య కోరాడు. కృష్ణపట్నం మద్రాసుకు ఉపరేవుగా వుండగలదని; రాయలసీమ అభివృద్ధికి దోహదకారి కాగలదని కామాక్షయ్య వివరించాడు. ఆహార

## జిల్లా వార్తలు

ధాన్యాలు, ఎరువులు, బొగ్గు, ఇనుము రవాణాకు ఈ రేవు అత్యంత అనుకూలంగా వుండగలదనికూడా కామాక్షయ్య విశదం చేశాడు.

అయినా ఏం ప్రయోజనం? బ్రిగేడియర్ ఓ. పి. నరులా అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన చిన్నరేవుల పరిశీలన సంఘం సిఫారసు చేసిన 21 చిన్నరేవులలో కృష్ణపట్నంకూడా వుందని; ఐదవ ప్రణాళికలో కేంద్ర ప్రభుత్వం చేపట్టే స్కీములలో కృష్ణపట్నాన్నికూడా అభివృద్ధి పరచవలసిందిగా ఆంధ్రప్రభుత్వం కేంద్రాన్ని అభ్యర్థించిందని; కాని నాల్గవ ప్రణాళికలో మంజూరు కాబడి అసంపూర్ణంగా నిల్చిపోయిన స్కీములకే ఐదవ ప్రణాళికలో అవకాశం కల్పించబడిందని; ఇతర కొత్త స్కీములు రాష్ట్ర ప్రభుత్వాలు తమ ప్రణాళికా కార్యక్రమంలో చేర్చి అమలు జరుపుకోవలసిందేనని ఆంధ్రప్రభుత్వానికి 1974 మార్చిలోనే తెలియజేయడం జరిగిందని; ఆంధ్ర ప్రభుత్వం పునఃపరిశీలి చవలసిందిగా కేంద్రాన్ని కోరుతూ, నాల్గవ ప్రణాళికలో ఐదవ రాష్ట్రాలకూ చిన్నరేవు అభివృద్ధికి సహాయపడవలసిందిగా కోరిందని—కేంద్రప్రభుత్వం కామాక్షయ్యకు జవాబిచ్చింది. ఐదవ ప్రణాళికలో స్పిల్ ఓవర్ స్కీముగా కాకినాడ అభివృద్ధి గావించబడుతుందని కేంద్రం తెలియచేసింది. అందువల్ల కాకినాడ తప్ప మరే చిన్నరేవును అభివృద్ధి చేయదలచుకున్నా, అది ఆ రాష్ట్ర ప్రభుత్వం తన ప్రణాళికా కార్యక్రమంగా అమలు జరుపుకోవలసిందేననికూడా కేంద్రం స్పష్టం చేసింది

అంటే కేంద్రానికి సంబంధించినంత వరకు కృష్ణపట్నానికి ఐంది సున్నా చుట్టబడిందన్నమాట. రాష్ట్రప్రభుత్వం దయదలిస్తే కృష్ణపట్నం అభివృద్ధికార్యక్రమం జరగాలి; లేకుంటే లేదన్నమాట. ఆంధ్రప్రభుత్వం ఆ ప్రస్తావన పెట్టుకున్నట్టు లేదు; నెల్లూరు జిల్లా నాయకులూ మళ్ళీ అడిగినట్టులేదు. ఇక ఎట్లావస్తుంది కృష్ణపట్నం?

### నాలుగు ఫిర్కాలకు ఆరుసూత్రాల నిధులు

ఐనమడుగు బి.వ. హైస్కూలు నూతన భవనానికి 27 తేదీ ప్రవేశోత్సవం చేస్తూ స్పీకరు శ్రీ రేబాల దశరథరామరెడ్డి, జిల్లాలో అభివృద్ధి చెందిన తాలూకాలలోని వెనుకబడిన ప్రాంతాల విషయం ప్రస్తావిస్తూ, నెల్లూరు తాలూకాలో 3 ఫిర్కాలకు, కోవూరుతాలూకాలో ఒక ఫిర్కాకు ఆరు సూత్రాల పథకంక్రింద వార్షికంగా కేటాయించబడిన 18 కోట్ల నిధినుండి సహాయం

— తరువాత 7 వ పేజీలో


## "రక్తదానమే ప్రాణదానము"

ప్రియమైన పురజనులారా!

1975 అక్టోబరు 1 తేదిన

గవర్నమెంటు పెద్ద ఆసుపత్రిలో

"అఖిలభారత రక్తదాన" వారోత్సవము

జరుపబడును.

దాతలకు, వదాన్యులకూ పేరెన్నికగన్న మన నెల్లూరు పట్టణము రక్తదానములో వెనుకబడుటయా! అన్నదానములకూ, భూరివిరాళములకూ, వాసికెక్కిన సింహపురిలో రక్తదాతలకు కొదువా?

★ యువజనులు ముందుకు రండి!

★ ప్రాణరక్షణ చేయుడు

★ మన పూరికి పేరుతెండి

ఇట్లు,

సూపరింటెండెంటు.

డి. యస్. ఆర్. హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రి.

నెల్లూరు.




వాకాడు హాస్టలు బాలికల మధ్య వి. వి. రాజు

# జనాభానుసరించి ఉద్యోగాలలో హరిజనులకు రిజర్వేషన్లు జరగాలి!

"వస్తున్నారు వస్తున్నారు
ఏలినవారొస్తున్నారు.
అంతటా సంరంభాలు
అంగళ్ళలో ఆడంబరాలు
సాహోపరిభాగాల్లో
స్వర్ణవర్ణ పతాకాలు..."

—వారం క్రితం సినారె కర్మాగారంలో ఉత్పత్తయిన సిరికొత్త గేయం యిది. నారాయణరెడ్డిగారు ఏ ఉద్దేశంతో ఈ గేయం వ్రాసినా, ప్రస్తుతానికి మన ఏలినవారి రాకపోకల సంబరాలు, ఆడంబరాలకు దీన్ని అన్వయించుకోవచ్చు.

సరే పోనిండి. ఈవారం మన జిల్లాకు వేంచేసిన ఏలినవారి సంఖ్య రెండు. గత వారమూ రెండు. అమాటకొస్తే ఏ వారం ఈ దాడి తప్పింది? ఈ సంఖ్య తగ్గిందా? పోయిన వారం ఏ. సి. వర్ధంతిలో అర్ధాంతరంగా వదిలి పెట్టేసిన సాం. సం. మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి, కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఉపనాయకుడు శ్రీ వి. వి. రాజు వగైరాలను కడదాకా సాగనంపి, తర్వాత ఈ వారం మంత్రుల్లోకి వస్తాం

20 తేది ఉదయం దగదర్తి మిట్టలో సాంఘిక సంక్షేమ శాఖయుల కాలేజి బాలికల హాస్టలుకు శ్రీరామమూర్తి రిబ్బన్ కత్తిరించారు. కలెక్టరు శ్రీ సి. అర్జునరావు అధ్యక్షించింది, హరిజన గిరిజనాదులు తమకు ప్రభుత్వాం చేస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుని, అభివృద్ధికి రావాలని ఉద్బోధించారు.

మూన్నాళ్ళ క్రితం శ్రీ ఏమను పట్టాభిరామరెడ్డి హెచ్చుకట్టిన 25 వేలు పెట్టింది, పునాదులు వేసి, ఫలాపేక్ష రహితంగా ప్రభుత్వానికి అప్పగించిన హాస్టలిది. తర్వాత ప్రభుత్వం దాదాపు ఒకటిమున్నర లక్షతో నిర్మాణం పూర్తిచేసింది. ప్రారంభోత్సవంనాడు మరొక లక్ష రూపాయలు మంజూరైంచట— మరికొన్ని గదులు కట్టించడానికి.

మనజిల్లాలో 1650 మంది హరిజన విద్యార్థులు కాలేజీల్లో చదువు కొంటున్నారని; వారిలో 1400 మందికి హాస్టలు సౌకర్యం కల్పించామని మంత్రి భాట్టం అన్నారు. హరిజన సంక్షేమంకోసం అన్ని ప్రభుత్వశాఖలూ కృషిచెయ్యాలని, సమితులు, జి. ప. లు యింకా హెచ్చుగా ఖర్చు చెయ్యాలని అన్నారు. ప్రతిజిల్లాలోనూ హరిజన గిరిజన జనాభానుసరించి ఉద్యోగాల రిజర్వేషన్లు జరగాలని మంత్రి అన్నారు.

జిల్లా సాంఘిక సంక్షేమాధికారి శ్రీ వి. గోవిందప్ప స్వాగతించారు.

జిల్లాకొక మోడల్ స్కూలు కావాలని మేగోరు; రకరకాల తీవ్రనేత హరిజన విద్యార్థులకు కోచింగ్ యిప్పించాలని ఆనం భక్తవత్సలరెడ్డి సూచించారు. హరిజన హాస్టళ్ళలో యితర కులాల విద్యార్థులనుకూడా చేర్చుకోవడం మంచిదని ఏనుగు పట్టయ్య అనుభవ పూర్వకంగా సలహా యిచ్చారు. వెంకటగిరిలో 50 మంది, గూడూరులో 75 మంది హరిజన విద్యార్థులున్నారని; వారికి హాస్టలు యిళ్లు దొరకలేదని ఎమ్మెల్యే ఓరేపల్లి వెంకటసుబ్బయ్య చెప్పారు. దొంకాయి, చేరారు— అని మంత్రి చల్లబర్చారు.

## గతవారం మంత్రులు

శ్రీరామమూర్తి గారి పౌరోహిత్యంక్రింద రెండు వర్ణాంతర వివాహాలు జరిగాయి; నల్గురు కొత్తదంపతులను ఆయన ఆశీర్వదించారు. అందరికీ ఆనం భక్తవత్సలరెడ్డి అవార్డులిచ్చారు.

తర్వాత మంత్రి శ్రీరామమూర్తి బుచ్చి వెళ్ళి, కట్టుబడిపాళెం హరిజనుల సాక

—తరువాత 7 వ పేజీలో


## విమిషాలలో మాయమయిన జలుబు!



# అమృతాంజనం




అమృతాంజనం 10 గ్రాముల సీసాలో

# నెల్లూరు నలుచెఱగుల్లో
## విమర్శకుడు

### కాంగ్రెస్ శిక్షణ శిబిరం

2 తేది శ్రీ ఆనం భక్తవత్సలంరెడ్డి అధ్యక్షతన జిల్లాకాంగ్రెస్ సమావేశం వాకాడులో జరిగింది. మేగోరి వగైరాలు అప్సెంట్; కంభనకుక కారణమన్నారు ఆనం సంజీవరెడ్డి, జనార్దనరెడ్డి, నానా దాస్, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు వగైరా లంతా పాల్గొన్నారు. పద్ధతిగా జరిగింది సమావేశం

నల మోతు చెంచురామానాయుడు, పాటూరు బాలసరస్వతమ్మ గారల మరణానికి సంతాపం వెలిబుస్తూ తీర్మానించబడింది.

జిల్లాస్థాయి కాంగ్రెస్ శిక్షణ శిబిరం 9, 10 తేదులలో వాకాడులో జరపుటకు నిర్ణయిస్తూ, ఆహ్వాన సంఘాధ్యక్షుడుగా శ్రీ జనార్దనరెడ్డిని నియమించడం జరిగింది.

శిబిరానికి 9 తేది వుదయం ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రారంభోత్సవం జరపుతారు. ప్రదేశ్ కాంగ్రెస్ ప్రెసిడెంటు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ అధ్యక్షత వహిస్తారు. ప్రధాన వక్త కేంద్ర మంత్రి శ్రీ కొత్తరఘురామయ్య. ఇతర వుపన్యాసకులు వి. బి. రాజు, పెండేకంటి వెంకటసుబ్బయ్య, ఎం.పి. శ్రీమతి సుమిత్ర కులకర్ణి, మంత్రులు ఆనం – మండలి – రాజారాం–భాట్టం గారలు.

10 తేది ఎం పి –హర్షదేవ్‌మాలవ్యా, కేంద్రమంత్రి కె. వి. రఘునాథరెడ్డి, పిడతల రంగారెడ్డి, రేబాల దశరథరామరెడ్డి, జక్కిన సుబ్బారావు, పి. నరసారెడ్డి మహేంద్రనాథ్, శ్రీమతి మార్గరెట్ ఆల్వా

శిబిరంలో పాల్గొనే ప్రతినిధులతో 9 తేది ఉదయం 6 గంటలకు రెండు బస్సులు సెంట్రల్ బ్యాంకి వద్దనుండి వాకాడుకు బయలుదేరుతాయట.

### బాలకృష్ణారెడ్డిగారి షష్టిపూర్తి

పద్మశ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డిగారి షష్టిపూర్తి అభినందన సభ 8 తేది సాయంత్రం వాకాడులో జరుగుతుంది. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అధ్యక్షత వహిస్తారు. విద్య – సాంఘిక సంక్షేమ– బలహీనవర్గశాఖల మంత్రులు కృష్ణారావు, శ్రీరామమూర్తి, రాజారాం; మన మంత్రి ఆనం వెంకటరెడ్డి; మన స్పీకరు రేబాల దశరథరామరెడ్డి; వి. బి. రాజుగారలు పాల్గొని వుపన్యసిస్తారు. అంతర్జాతీయ విఖ్యాత నర్తకి యామినీ కృష్ణమూర్తి భరతనాట్య ప్రదర్శనంకూడా వుండవచ్చు.

మొత్తానికి వాకాడు మూడురోజులపాటు వెలిగిపోతోతుంది.

### కోటకుకూడా....

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు 9 తేది వాకాడు కాంగ్రెస్ శిబిర ప్రారంభోత్సవానికి ముందు, ఆరోజు వుదయం కోటకూడా సందర్శిస్తున్నారు. సమితి సమావేశం వగైరాలు కార్యక్రమాలు.

ముఖ్యమంత్రి 8 తేది రాత్రి వాకాడు సంస్థ గెస్టుహౌస్‌లో వుంటారు; 9 తేది సాయంత్రం మద్రాసుకుపోయి హైదరాబాదుకు విమానం ఎక్కుతారు.

### డిగ్రీ ఫలితాలు

డిగ్రీ పరీక్షాఫలితాలు కాలేజి కొన్నియిబ్బాము బిగరావియున్నాము. బ్రాకెట్లలో వరుసగా డిస్టింక్షన్, ఫస్టు, సెకెండు క్లాసుల వివరాలున్నాయి.

| కాలేజి | పరీక్షకు కూర్చున్నవారు | పాసైనవారు | శాతం |
|---|---|---|---|
| బి. యస్‌సి | | | |
| కావలి | 34 | 33 (2,10,15) | 96 |
| విద్యానగర్ | 32 | 27 (–,7,16) | 84 |
| డి.కె.డబ్ల్యు. | 51 | 38 (2,21,14) | 75 |
| వింజమూరు | 6 | 4 (–,2,2) | 66 |
| వి. ఆర్. | 90 | 50 (1,16,21) | 55 |
| గూడూరు | 17 | 9 (–,6,3) | 47 |
| కందుకూరు | 14 | 13 | 97 |
| బి. కాం. | | | |
| వింజమూరు | 9 | 9 (–,3,5) | 100 |
| గూడూరు | 27 | 20 (–,–,11) | 75 |
| వి. ఆర్. | 198 | 133 (–,12,65) | 66 |
| బి. ఏ. | | | |
| డి.కె.డబ్ల్యు. | 54 | 40 (–,–,16) | 74 |
| వి. ఆర్. | 60 | 12 (–,2,3) | 20 |
| కందుకూరు | 14 | 12 | 86 |

### నకిలీ మందులు– కావలి అరెస్టులు

చిత్రగుంటవాసి పఠాభాయి అనునతనికి 'సూరోబియాజ ఫోర్టు' మాత్రలకు బదులు నకిలీమాత్రలు యిచ్చారనే ఫిర్యాదు పై కావలి విజయలక్ష్మి మెడికల్ సెంటర్ యజమానులు మెంటా హరనాథ్, అచ్యుత వెంకటేశ్వర్లును టవున్ ఎస్. ఐ శ్రీ అదెప్ప 28 తేది అరెస్టుచేసి రిమాండుకు పంపారు. ఆ నకిలీ మాత్రలను వైద్యపరీక్షనిమిత్తం కలకత్తాకు పంపారట

పఠాభాయి ఈ సూరోబియాజ మాత్రలవల్ల నిజమయ్యే పోగా, మెకనరాలు పట్టుకుపోయాయట. విజయసింట డాక్టరు నకిలీమాత్రలని పసిగట్టి రిపోర్టు ఇవ్వమన్నాదట. దానిమీదట ఈ వ్యవహారం.

### రత్నసభాపతి

రాష్ట్రభూమి తనఖాబ్యాంకు పర్సన్ ఇన్‌చార్జ్ శ్రీ రత్నసభాపతి 2 తేది నెల్లూరు వచ్చారు. మధ్యాహ్నం కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో పత్రికాగోష్ఠి

రత్నసభాపతి అధికారానికొచ్చి సరిగ్గా సంవత్సరమైంది. ఈ స్వల్పవ్యవధిలోనే భూ. త. బ్యాంకుల బకాయిలు వసూలుగొట్టడానికాయన చాలాచర్యలు తీసుకొన్నారు. అప్పుకు దరఖాస్తు పెట్టుకొన్న 25రోజుల్లో మంజూరయ్యేట్లు చేశాడట. వసూళు ఖర్చులు తగ్గించడానికి ప్రయత్నిస్తున్నాడట.

మన జిల్లాలో గొర్రెల పెంపకానికి భూ. త. బ్యాంకుల ద్వారా 9 లక్షలు ఇవ్వబోతున్నారట

రాత్రి కో. సె. బ్యాంకులో వంగల్లు కోదండరామరెడ్డి పటావిష్కరణ, రత్నసభాపతి సన్మానం. వివరాలు పై వారం.

### చెన్నూరు ఆస్పత్రి

పాతికవేల విరాళంతోనే చెన్నూరుకు (గూడూరుతాలూకా) గవర్నమెంటు హాస్పిటల్ వచ్చేట్టుంది. ఈ విషయంలో జనార్దనరెడ్డి ముఖ్యమంత్రికి ఒక నివేదిక యివ్వడం, ఆయన 'యస్' అనడం జరిగిపోయింది. అది క్రియారూపం పొందినప్పుడు సంతోషిస్తాం!

### శ్రీనాథ జయంతి

5 తేది సాయంత్రం టౌన్ హాల్లో శ్రీనాథ జయంతి మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజి రెర్లరరు డాక్టర్ దేవరం చిన్నికృష్ణయ్య ప్రసంగిస్తారు.

— —


నెల్లూరు శ్రీ లీలామహల్‌లో
దశరా కానుక

క్రొత్త ఒరవడిమపై వచ్చిన అమెరికన్ చిత్రాలలో మొట్టమొదటి చిత్రం ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రథమ సర్ రిలీజ్.

**FREE BIE AND THE BEAN**

**ఫ్రీ బీ మరియు ది బీన్**

ద్రోహులను పట్టుకుంటానికి అవకతవకలు పడే ఇద్దరు సి.ఐ.డి. పోలీసుల కథ.



నెల్లూరు సబ్ కోర్టులో
ఒ. యస్. 138/71 ఐ. పి. 59/72

యుద్దనపూడి జుంకమ్మ —వాది

అవధానం వెంకటవిజయరామయ్య —ప్రతివాది

ఈనెంబరు డిక్రీ బాకీకిగాను ప్రతివాది తాలూకు యిందుక్రింద వుదహరించిన షెడ్యూలుదాఖలా స్థిరాస్తిని పైకోర్టునద్ద 6–10–75 తేది పగలు 12 గంటలపై 5 గంటలలోపల యేలం జరుపబడును

ఆస్తి షెడ్యూలు

నెల్లూరుతాలూకు నెల్లూరుటౌను మూలాపేట భువనేశ్వర అగ్రహారంలో ప్రతివాది స్వాధీనంలోయుండు వార్డునెం. 20 డోరు నెం. 579 రు షుమారు 25 అంకణములు కాలిస్థలమున్ను ఈస్థలములో కట్టివుండు 3 అంకణములు మిద్దెయిల్లున్ను 8 అంకణములు పెంకుటింట్లున్ను 3 అంకణములు తాటియాకులతో వేసిన వసారాయున్ను యిందుకుసంబంధించినఖాలీస్థలం షుమారు 11 అంకణములున్ను.

వాది కిమ్మతు 5000-00
అమీనా కిమ్మతు 12,000-00

–కె కోదండరామయ్య,
వాది అడ్వకేటు.

23-9-75





# విజ్ఞప్తి

9-10-75 ఉదయం 7-30 గంటలకు

కోట గ్రామంలో

సంగీత నాట్యకళాశాలను, టైపురైటింగ్ కేంద్రమును

ముఖ్యమంత్రి

శ్రీ జలగం వెంగళరావుగారు

ప్రారంభించెదరు.



మైనర్ ఇరిగేషన్ మంత్రి

శ్రీ ఆనం వెంకటరెడ్డిగారు

అధ్యక్షత వహింతురు.

తదుపరి 8-30 గంటలకు

## జిల్లా రైతుమహాసభ జరుగును.

శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు, సమితి అధ్యక్షులు పాల్గొనెదరు.

**జిల్లాలోని రైతుసోదరులంతా విచ్చేయప్రార్థన.**

— ఇట్లు —

నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి
ఆహ్వాన సంఘాధ్యక్షుడు.

# నీతి నిజాయితీలకు, పట్టుదలకు నిలయం శ్రీ చెంచురామానాయుడు

## —నెల్లూరులో చిత్రపటావిష్కరణ

నీతి నిజాయితీలకు, పట్టుదలకు నిలయం కీ. శే. చెంచురామానాయుడు—అని, 26 తేది నెల్లూరు జి. ప. హాల్లో చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి స్వర్గీయనాయుడుగారికి నివాళులర్పించారు.

...అయితే క్రమశిక్షణగల వ్యక్తి అని నాయుడుగార్నిగూర్చి నేను అనలేను. కారణం— ఏ కార్యక్రమానికికూడా సకాలంలో హాజరయేవాడుకాదు, టైములో ఏ పని చేసేవాడుకాదు. ఆయన నాయకుడు కాదు; సుశిక్షితుడైన కార్యకర్తగా ప్రజలకు బహుముఖంగా సేవచేశాడు ఆయన ఎప్పుడూ సుఖ సౌఖ్యాలను ఆశించేవాడు కాదు. జిప్పుల్లో, అఖరుకు ట్రాక్టర్లలో కూడా ప్రయాణం చేసేవాడట – అన్నారు శ్రీ గోపాలరెడ్డి. ఒంగోలు జిల్లా పరిషత్తు ఏర్పాటు చేసిన చెంచురామానాయుడు స్మారకనిధికి అందరూ సహకరించాలి అని శ్రీ గోపాలరెడ్డి విజ్ఞప్తి చేశారు.

చెంచురామానాయుడుగారి చిత్రపటాన్ని రాష్ట్ర రాజకీయజంట ఎం. ఎల్. సి. డేగా రామగోపాలరెడ్డి, ఎం. ఎల్. ఎ. నువ్వుల వెంకటరత్నంనాయుడు గారలు బహూకరించారు. చేర్మెన్ మేగోర గోపాలరెడ్డిగారిచేత ఆవిష్కరింపచేశారు; స్వీకరు. శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారిచేత అధ్యక్షింపచేశారు.

శ్రీ దశరథ రామరెడ్డి ప్రసంగిస్తూ— స్వర్గీయ చెంచురామానాయుడు పార్టీకి, నాయకుడికి విధేయుడుగా వుండేవాడు. సుగుణ విశేషాలవల్లకాని, కమ్మవారిలో వారికున్న పలుకుబడివల్లకాని ఏ. సి. నాయుడుగారిని జి. ప. చేర్మెన్ చేశారు. నాయుడుగారు ఆయనకు ఎంతో విశ్వాస పాత్రంగా వుండేవారు. ఆయన నిరాడంబరుడు; నిదానంగా ఆలోచించి ఏ పనినైనా పట్టుదలతో సాధించేవాడు. నాకు తెలిసి ఆయన ఎవ్వరికీ అన్యాయం, అపకారం చేయలేదు. ఆయన లేనిలోటు ఒంగోలు జిల్లాకేకాదు, నెల్లూరుజిల్లాకు కూడా తీరనిది —అన్నారు.

శ్రీ ఆనం సంజీవరెడ్డి ఆర్. డి. ఆర్. తో సహజంగానే విభేదించారు. నాయుడు గారు కమ్మకులానికో లేక ఏ వర్గానికో నాయకుడుకాదు అని సంజీవరెడ్డి వక్కాణించారు. ఆయన అన్ని తరగతులవారి అభిమానాన్ని చూరగొన్నారు; వున్నత పదవులను అధిష్టించారు అన్నారు శ్రీ సంజీవరెడ్డి – చెంచురామానాయుడు గారు ఏపని తొందరపడి చేసేవాడుకాదని, ఒక్కోసారి పనిపెట్టుకొని జిల్లాపరిషత్తు ఆఫీసుకుపోతే నాయుడుగారి కెదురుగా రాత్రంతా కూర్చోవలసివచ్చేదని, ఆయన సిబ్బందిచేతకూడా రాత్రింబవళ్లు పనిచేయించేవాడని సంజీవరెడ్డి నాయుడుగారితో తన కున్న అనుబంధాన్ని, అనుభవాన్ని వివరించారు.

శ్రీయుతులు వేమారెడ్డి వెంకురెడ్డి, వి. అనంతరామయ్య, మరుపూరు కోదండరామరెడ్డి, నువ్వుల వెంకటరత్నంనాయుడు ప్రభృతులు నాయుడుగారి శీలసంపదను, సేవాజీవితాన్ని శ్లాఘిస్తూ వుపన్యసించారు.

సభా ప్రారంభంలో చేర్మెన్ శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి సదస్యులకు స్వాగతం చెప్పారు. పదవివున్నా లేకున్నా చెంచురామానాయుడుగారు గౌరవపాత్రులయ్యారని; ఆయన పదవులవెంట పడలేదని, పదవులే ఆయన వెంటబడ్డాయని మేగోర అన్నారు.



చెంచురామానాయుడుగారి చిత్రపటావిష్కరణ : మేనకూరు గోపాలకృష్ణారెడ్డి, నువ్వుల వెంకటరత్నంనాయుడు, డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి, రేబాల దశరథరామరెడ్డి

చెంచురామానాయుడుగారి రూపపటం సెప్టెంబరు 26 తేది ఆవిష్కరింపబడితే అక్టోబరు 2 తేది వరకు గోడను అలంకరించలేదు ఎగ్జిబిషన్సార్థ గ్రాహ్యం, పాడిదాం, విమర్శించాం—అయినా నెల్లూరు జి. ప. కు దున్నలేదు, చలనంలేదు! మాజీ జిల్లా బోర్డు ప్రెసిడెంట్ల పటాన్ని ఎక్కడో పాతమిటి గదులలో, అస్తవ్యస్తంగా పడివున్నాయి. విశ్వసూత్ర గడచినా వాటిని క్రిందికిదించి, క్రొత్తహాలులో అలంకరించే దిక్కులేదు. పని చిన్నది; లక్ష్యం పెద్దది!

— —


## రైతులకు శుభవార్త

మూనెతీసిన వేపగింజలపిండి పైరులకు బలముచేయును. చీడపీడలనుండి పైరులను కాపాడును ముఖ్యముగా వర్జీనియా పొగాకు, నాటు పొగాకు, మిర్చి, ప్రత్తి, మొక్కజొన్న, జొన్న, సజ్జ, పసుపు, ద్రాక్ష, వరి పైరులకు అమోఘముగా పనిచేయును మేము సప్లయిచేయు వేపగింజ పిండి నుండి శాస్త్రీయపద్ధతులలో మూనెను తీసివేయుటచే; నీటిలో సులభముగాకలిగి పైరులమీద చల్లుటకు బహు అనుకూలముగానుండును.

—: దొరకుచోటు :—

**ఈస్ట్‌కోస్టు ఆయిల్ కార్పొరేషన్**
వార్డు నెం. 22, భీమవరం,
పశ్చిమగోదావరిజిల్లా.

ఫోన్ నెం. 458. గ్రామ్స్. "VEGOIL"



## A BETTER PAINT WITHIN YOUR REACH

# DUROCEM

### FOR DECORATION AND PROTECTION




# డ్యూరోసెమ్

## అలంకరణకు - రక్షణకు

సాటిలేని వాటర్ ప్రూఫ్ సిమెంటు కోటింగ్

BRITISH PAINTS (INDIA) LIMITED



ఫోన్ 206

# ఆంధ్ర శానిటరీ స్టోర్సు

సుబేదారుపేటరోడ్డు - నెల్లూరు-1.
(కనకమహలు దగ్గర)

గోడలకు, కొయ్యలకు కవచంలాంటి

బ్రిటిష్ పెయింట్సు వాడండి.

బ్రిటిష్ పెయింట్సు, సింథటిక్ ఎనామిల్సు, డిస్టెంపరు, మొదలగు రంగులు-
ప్యారీవేర్, H. & R. జాన్సన్ టైల్స్, మోడరన్ సి.పి. క్రోమ్ బాత్‌రూం ఫిట్టింగులు.

డీలర్సు:-

డ్రైనేజి ఆర్టికల్సు, జి. ఐ. పైపులు, ఫిట్టింగులు, ఆధునాతనమైన అన్నిరకాల శానిటరీ సామానులు మావద్ద కలవు.


Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore A. P.